www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరం

ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరం (ఐఐజీఎఫ్)-2024 డిసెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలోని భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సదస్సు థీమ్ 'ఇన్నోవేటింగ్ ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫర్ ఇండియా'. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఈఐటీవై), నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఐఎక్స్ఐ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇంటర్నెట్‌ను సమానంగా వినియోగించేలా నిర్ధారించడం, డిజిటల్ ఎకోసిస్టమ్ కోసం చట్టబద్ధమైన, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లు ఏర్పాటు చేయడం, ఎనర్జీ ఎఫిషియన్సీ, ఎకో ఫ్రెండ్లీ డిజిటల్ పద్ధతులు అవలంబించడం, ఆన్‌లైన్‌లో జరిగే కార్యకలాపాలపై సైబర్ సెక్యూరిటీ చర్యలు చేపట్టడం దీని ప్రధానాంశాలు. గ్లోబల్ ఇంటర్నెట్ గవర్నెన్స్ చర్చలకు ఒక వేదికను ఏర్పాటు చేయాలన్న భారతదేశ ఆలోచన మేరకు ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరాన్ని 2021లో ప్రారంభించారు.

# స్టెమ్ Vs లిబరల్ ఆర్ట్స్




**ఏది ఎంచుకోవాలి?**

- విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు స్టెమ్ (Science, Technology, Engineering and Mathematics), లిబరల్ ఆర్ట్స్ రెండింటిలో ఏది అనే ఎంపిక భవిష్యత్తును నిర్ణయిస్తుంది.
- స్టెమ్ ఫీల్డ్ కెరీర్ గ్రోత్, జాబ్ మార్కెట్ అవకాశాలను ఇస్తుంటే, లిబరల్ ఆర్ట్స్ వివిధ నైపుణ్యాలను, ఫ్లెక్సిబిలిటీని అందిస్తుంది.
- మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆ సవాళ్లను ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తయారు చేయాలని, ఇందుకు క్రాస్ డిసిప్లినరీ విధానంతో స్టెమ్‌ను లిబరల్ ఆర్ట్స్‌తో మిళితం చేసి నేర్చుకోవాలని విద్యా నిపుణుల సూచించారు.
- మారిన గ్లోబల్ ఎడ్యుకేషన్ ట్రెండ్‌తో భారతీయ విద్యార్థులు నాణ్యమైన పై చదువుల (హయ్యర్ స్టడీస్) కోసం విదేశాలకు వెళ్లడానికి మక్కువ చూపిస్తున్నారు.
- 2024 గణాంకాల ప్రకారం 10 లక్షలకు పైగా విద్యార్థులు విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్నారు.
- స్టెమ్, లిబరల్ ఆర్ట్స్‌లో దేన్ని ఎంపిక చేసుకోవాలనేదే ప్రధానం.
- టాప్ టైర్ ప్రోగ్రామ్స్‌తో విదేశీ కోర్సులు వాటి ప్రత్యేకతలతో, అవకాశాలతో విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి.
- హై జాబ్ డిమాండ్, ఆకర్షణీయమైన వేతనం, ఇమ్మిగ్రేషన్ అవకాశాలతో మిగిలిన వాటి కంటే 'స్టెమ్' నే ఎక్కువ మంది ఎంపిక చేస్తున్నారు.
- వేగంగా మారుతున్న అడాప్టివ్ స్కిల్స్, ఇంటర్‌డిసిప్లినరీ జ్ఞానాన్ని అందించే లిబరల్ ఆర్ట్స్ ప్రోగ్రామ్స్ యూఎస్‌లో సర్వసాధారణం.
- ప్రతి ఫీల్డ్‌కు సంబంధించి అనుకూలతలు, కెరీర్ లక్ష్యాలు, ఉద్యోగావకాశాలు తెలియజేస్తూ వ్యక్తిగత/స్వీయ సామర్థ్యాల ఆధారంగా నిర్ణయాన్ని తీసుకునేవారికి సవివరంగా పూర్తి సమాచారాన్ని అందిస్తున్నాం.


స్టెమ్ (S.T.E.M)

- అధిక డిమాండ్, లాభదాయకమైన కెరీర్ అవకాశాలు, ఇమ్మిగ్రేషన్ బెనిఫిట్స్/ సౌకర్యాలు

**జాబ్ డిమాండ్**

- టెక్నికల్ కోర్సులపై విద్యార్థుల మక్కువ స్టెమ్‌ను ప్రపంచ వ్యాప్తంగా హై డిమాండ్ ఫీల్డ్‌గా నిలిచేలా చేసింది.
- ప్రపంచ దేశాలన్నీ టెక్నాలజీ, సైన్స్, ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై పెట్టుబడులు పెట్టడంతో ఈ సెక్టార్‌లో ఉద్యోగావకాశాల డిమాండ్ పెరిగింది.
- వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ వారి గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2023 ప్రకారం సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో టాప్ 15 దేశాల్లో యూఎస్, యూకే, ఆస్ట్రేలియా నిలిచాయి.
- సిలికాన్ వ్యాలీకి పుట్టినిల్లు, ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీస్, అధికంగా ఆర్ అండ్ డీ పై ఇన్వెస్ట్‌మెంట్ వంటివి స్టెమ్ ఎడ్యుకేషన్‌కు యూఎస్‌ను ప్రైమ్ డెస్టినేషన్‌గా మార్చాయి.
- స్టెమ్ గ్రాడ్యుయేట్స్ టెక్, రీసెర్చ్ ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందుతున్న యూఎస్, యూరప్, ఆస్ట్రేలియా, కెనడా వంటి ప్రాంతాల్లో సులభంగా ఉద్యోగావకాశాలు పొందుతున్నారు.
- భారతీయ విద్యార్థులు తగిన స్కిల్స్‌తో స్టెమ్ కోర్సు పూర్తి చేస్తే ఎన్నో సంస్థలు ఉద్యోగావకాశాలతో సిద్ధంగా ఉన్నాయి.
- ఒక విద్యార్థి 'స్టెమ్' కోర్సుతో గుర్తించబడితే అన్ని డెస్టినేషన్స్‌కు ఒక సంవత్సరం అదనపు వర్క్ పర్మిట్ వీసాను పొందవచ్చు.

**స్టెమ్‌లో కెరీర్**




- స్టెమ్ గ్రాడ్యుయేట్స్‌కు బిజినెస్, ప్రభుత్వ, నాన్ ప్రాఫిట్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వివిధ కెరీర్ అవకాశాలున్నాయి.
- అధిక రీసెర్చ్ సంస్థలున్న యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలు స్టెమ్ ఇన్నోవేషన్‌కు అదేవిధంగా ఇంజినీరింగ్, ఐటీ, సైంటిఫిక్ రీసెర్చ్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన విద్యార్థులకు ప్రత్యేక వసతులతో అర్హతలకు తగిన ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి.
- భారతీయ విద్యార్థులకు టాప్ డెస్టినేషన్‌గా మారిన యూరప్‌లో స్టెమ్ ఫోకస్డ్ విశ్వవిద్యాలయాలు రియల్ వరల్డ్ అప్లికేషన్స్ వంటి ప్రాజెక్ట్స్‌తో గ్రాడ్యుయేట్స్‌కు ప్రాక్టికల్ అనుభవాన్ని అందిస్తున్నాయి.

**వేతనం, ఇమ్మిగ్రేషన్**

- ఆర్థిక ప్రయోజనాలతో ముడిపడిన స్టెమ్ ఫీల్డ్స్ అధిక వేతనాలతో కూడిన ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి.
- ఉదాహరణకు సాధారణ స్టెమ్ వర్కర్‌కు యూఎస్‌లో 64 వేల డాలర్ల వేతనం అందిస్తున్నారు. నాన్ స్టెమ్ ఉద్యోగులకు 40 వేల డాలర్లకు పైగా వేతనాన్ని అందిస్తున్నారు.
- దీనికితోడు ఇమ్మిగ్రేషన్ పాలసీలు కూడా స్టెమ్ గ్రాడ్యుయేట్స్‌కు కొన్ని దేశాలు వర్క్ వీసాలను, రెసిడెన్సీ పాత్‌వేస్‌ను పొడిగించడం వంటి అదన లాభాలతో తోడ్పడుతున్నాయి.
- ఉదాహరణకు యూఎస్, యూకే, కెనడా వంటివి పోస్ట్-స్టడీ ఉద్యోగావకాశాలను స్టెమ్ గ్రాడ్యుయేట్స్‌కు అందించడంతో వారి ఉద్యోగ భద్రత, స్థిరత్వం ఏర్పడి, రిటైరయ్యే సమయానికి అంతర్జాతీయంగా అనుభవాన్ని పొందుతున్నారు.

**లిబరల్ ఆర్ట్స్ కరిక్యులం**

- యూఎస్ కంటే తక్కువ ప్రాబల్యం ఉన్న యూరప్‌లో లిబరల్ ఆర్ట్స్ విద్య చోటు దక్కించుకొని ఆ ఖండంలోని వివిధ ప్రాంతాలకు విస్తృత అవకాశాలను అందిస్తుంది.
- నెదర్లాండ్స్, జర్మనీ వంటి దేశాల్లో సైంటిఫిక్/ టెక్నికల్ స్టడీస్‌తో హ్యుమానిటీస్‌ను అనుసంధానం చేసే ఇంటర్ డిసిప్లినరీ కార్యక్రమాలను యాక్సెస్ చేయవచ్చు.
- క్రిటికల్ థింకింగ్, కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, కల్చరల్ ఫ్లూయన్సీ వంటి నైపుణ్యాల అభివృద్ధిపై లిబరల్ ఆర్ట్స్ దృష్టి సారిస్తాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ స్కిల్స్ కీలకమైనవి.




**లిబరల్ ఆర్ట్స్ కెరీర్**

- స్టెమ్ ఫీల్డ్స్ నిర్దిష్టమైన ఉద్యోగావకాశాలను అందిస్తున్నా.. లిబరల్ ఆర్ట్స్ గ్ర్యాడ్యుయేట్స్ మార్కెటింగ్, విద్య, పబ్లిక్ రిలేషన్స్, జర్నలిజం, కన్సల్టేటింగ్ వంటి రంగాల్లో విస్తృత ఉద్యోగావకాశాలు ఉన్నాయి.
- టెక్ కంపెనీలు సైతం హ్యూమన్ సెంట్రిక్ ఫీల్డ్స్ అయిన యూఎక్స్ డిజైన్ / కమ్యూనికేషన్స్ రంగాల్లో నిపుణులకు అవకాశాలిస్తున్నాయి.
- ఇంటర్ డిసిప్లినరీ సౌలభ్యంతో లిబరల్ ఆర్ట్స్ గ్రాడ్యుయేట్స్ ప్రత్యేకించి డేటా అనలిటిక్స్, ఎన్విరాన్‌మెంట్ స్టడీస్ వంటి టెక్నికల్ అంశాలతో ముడిపడి మారుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్స్‌కు అనుగుణంగా తమని తాము మార్చుకోడానికి అవకాశం ఉంటుంది.

**స్టెమ్ + లిబరల్ ఆర్ట్స్**

- స్టెమ్‌ను లిబరల్ ఆర్ట్స్‌ను క్రాస్ డిసిప్లినరీ విధానంతో వీటిని అనుసంధానం చేయడంతో విద్యార్థులకు ఎంత ఉపయోగమో దాని విలువను విద్యారంగ నిపుణులు తెలియజేశారు.
- నానాటికీ క్లిష్టంగా మారుతున్న ప్రపంచ జాబ్ మార్కెట్‌ను ఎదుర్కోవాలంటే స్టెమ్, లిబరల్ ఆర్ట్స్‌ను మిళితం చేసి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- సాంకేతిక విజ్ఞానాన్ని హ్యుమానిటీస్ ఆధారిత స్టడీస్‌తో అనుసంధానం చేసి దాని విలువ మరింత పెరగాలంటే 21వ శతాబ్దానికి అనుగుణంగా లిబరల్ ఆర్ట్స్ అప్‌డేట్ అవ్వాలని నిపుణులు చెబుతున్నారు.

**స్టెమ్? లిబరల్ ఆర్ట్స్?**
**ఏది ఎంచుకోవాలి?**

- ఈ విషయాన్ని నిర్ధారించుకోవాలంటే విద్యార్థులు విభిన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**1. వ్యక్తిగత ఆసక్తి, బలాలు**

- అనలిటికల్ ప్రాబ్లం సాల్వింగ్‌లో నైపుణ్యం, ఆసక్తి ఉన్నవారు స్టెమ్ కోర్సును, స్టోరీ టెల్లింగ్, కల్చర్, హ్యూమన్ బిహేవియర్‌పై ఆసక్తి ఉన్నవారు లిబరల్ ఆర్ట్స్‌ను ఎంచుకోవచ్చు.

**2. ప్రాంతం, భాష**

- భారతీయ విద్యార్థుల్లో స్టెమ్ కోర్సులకు యూరప్ ఎంతో ప్రాచుర్యం పొందింది. నెదర్లాండ్స్, జర్మనీ, స్కాండినేవియా వంటి ప్రాంతాలు యూఎస్‌తో పోలిస్తే ఆంగ్లంలో ప్రోగ్రామ్స్‌ను తక్కువ ఫీజుకు బోధిస్తున్నారు. అందుకే యూఎస్ కంటే యూరప్‌కే ఎక్కువ మక్కువ చూపుతున్నారు.

**3. ఉపాధి అవకాశాలు**

- స్టెమ్ విద్యార్థులకు నిర్దిష్టమైన, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగావకాశాలు ఉన్నాయి. లిబరల్ ఆర్ట్స్ విస్తృతమైన ఉద్యోగావకాశాలను అందిస్తున్నప్పుడు అందుకు అనుగుణంగానే విద్యార్థులు కూడా కెరీర్ ప్లానింగ్, నెట్‌వర్కింగ్‌తో ప్రణాళికను సిద్ధం చేసుకోవడం వల్ల విభిన్న సంస్థల్లో ఎన్నో ఉద్యోగావకాశాలను వరించవచ్చు.

**4. లాంగ్ టర్మ్ గోల్స్, ఇమ్మిగ్రేషన్**

- యూఎస్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో స్టెమ్ ఫీల్డ్స్ లాంగ్ టర్మ్ వీసా ప్రోగ్రామ్స్‌ను తరచుగా అందిస్తాయి. అంతర్జాతీయ అనుభవాన్ని పొందాలనుకునే విద్యార్థులకు ఇది కీలకం. స్మూత్ ఇమ్మిగ్రేషన్ పాత్‌వేస్, వర్క్ వీసా పొడిగింపు విషయంలో స్టెమ్ గ్రాడ్యుయేట్స్ లబ్ధి పొందుతారు.

**- అవసరాల సాయిఈశ్వర్**

## సైబర్ సెక్యూరిటీ హ్యాక్‌థాన్

కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) గ్లోబల్ సైబర్‌సెక్యూరిటీ హ్యాక్‌థాన్ ప్రకటన విడుదల చేసింది.

- గ్లోబల్ సైబర్‌సెక్యూరిటీ హ్యాక్‌థాన్ "Hack IITK 2024" వెరు పాల్గొనవచ్చు ?
- సెబర్ సెక్యూరిటీ ఔత్సాహికులు, విద్యార్థులు, స్టార్టప్స్, ప్రొఫెషనల్స్ దీనిలో పాల్గొనవచ్చు.
- ఈ పోటీ హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. దీనిలో వివిధ రౌండ్లను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఫైనల్ పోటీని ఐఐటీ కాన్పూర్ క్యాంపస్‌లో నిర్వహిస్తారు.
- హ్యాక్ ఐఐటీకే 2024ను సైబర్ సెక్యూరిటీ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ (సీ3ఐహబ్), టెక్కృతి సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.
- ఈ ఫ్లాగ్‌షిప్ పోటీ ద్వారా వాస్తవ ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ ఔత్సాహికులను ఒకచోట చేర్చడం ఈ పోటీ లక్ష్యం.

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 9
- **వెబ్‌సైట్:** https://hackathon.iitk.ac.in

